
సాయంత్రం చల్లగా ఆహ్లాదంగా వుంది. బయట కుర్చీ వేసుకుని కూర్చున్నాడు రాజు. చేతిలో షర్‌లాకూమ్స్ పుస్తకం సీరియస్‌గా చదివేస్తున్నాడు. బి. ఎ. పూర్తిచేసి ప్రస్తుతం నిరుద్యోగిగావున్న రాజుకి సి.ఐ.డి. అంటే మహా ఇష్టం.


చిన్నప్పటినించి రాజులో అదే కోరిక. చిన్నప్పుడు మేస్టారు ఒక్కొక్కరిని లేపి "నువ్వు పెద్దయితే ఏం అవాలనుకుంటున్నావు" అని అడిగినపుడు రాజు తడువుకోకుండా లేచి నిల్చుని "సి.ఐ.డి.సార్" అంటే క్లాసంతా గొల్లున నవ్వారు.

# ఎముక

గిడుగు స్నేహలత



చిన్నప్పటినించి రాజు ఎనిడ్‌బ్లయిటన్, నేన్‌సీ(్రటా వగైరా ఎడ్వన్‌చర్ కథలు చదివి. బుర్ర పదును చేసుకున్నాడు. ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించడం, ఇంట్లో చెంచాల దగ్గరనించి ఏ వస్తువు పోయినా అది దొరికేదాకా నిద్దరపోయేవాడు కాదు. వాడి బామ్మ మావాడు గొప్ప సి.ఐ.డి. అవుతాడు అని తెగ పొగిడేది. ఇప్పుడు కూడా రాజు ఆ పరీక్షలకే ప్రిపేర్ అవుతున్నాడు.




ఇంతలో రాజు ఎదురుగుండా ఒక బక్కచిక్కిన నల్లకుక్క వచ్చి కూర్చుంది. దాని నోట్లో ఓ పెద్ద ఎముక ముక్క వుంది. అది ఆ ఎముకని కొరుకుతూ కట్... కట్ అని శబ్దం చేస్తూ రాజు బుర్రలోకి ఏదీ ఎక్కకుండా అంతరాయం కలిగిస్తోంది. రాజు విసుగ్గా దాన్ని అదిలించాడు. అది ఏ మాత్రం కదలలేదు. కోపంగా చేతిలో ఉన్న పుస్తకాన్ని దాని మీదకు విసిరాడు. బైండ్ బుక్ అవడం వల్ల దానికి పాపం దెబ్బ తగిలి కుయ్... అంటూ వెళ్ళిపోయింది.

రాజు విసుగ్గా వంగి పుస్తకం తీసుకుంటూ కుక్క వదిలేసిన ఎముకని చూశాడు. రాజు నుదురు ముడిపడింది. దాన్నే ఓ రెండు నిమిషాలు చూశాడు. చేతితో దాన్ని పైకెత్తి అటూ ఇటూ తిప్పి పరిశీలించాడు.

ఆ ఎముక జంతువుది కాదు, మనిషిది.

'84 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

మనిషి మోకాలు క్రిందవుండే ఎముక అది. రాజు బుర్ర చురుగ్గా పనిచేయటం మొదలెట్టింది. 'ఒక మనిషికి సంబంధించిన ఎముక ఈ పిచ్చికుక్కకి ఎలా దొరికిందబ్బా! ఎముకలంటే కుక్కలకి చాలా ఇష్టం. అవి ఎముకలు ఎక్కడవున్నా వాసన ద్వారా పోల్చి తవ్వి అయినా సరే బయటికి తీస్తాయి. అది వాటి స్వభావం.....' ఇలా ఆలోచిస్తున్న కొద్దీ, రాజుకి ఇది ఏదో హత్య కేసని అనుమానం బలపడసాగింది. రాజు చివరికి ఒక నిశ్చయానికి వచ్చాడు – 'ఇది హత్య కేసే కాబట్టి ఈ పిచ్చికుక్కని ఫాలో అయితే అది ఎక్కడినించీ తెస్తోందో తెలిసిపోతుంది. అపుడు వాటిని పట్టుకెళ్ళి పోలీసులకిస్తే వెంటనే తనని వాళ్ళు ఎంతో మెచ్చుకుంటారు. పేపర్‌లో తనఫొటో పడుతుంది.' ఇలా ఆలోచిస్తూ రాజు అలాగే ఎముకని పట్టుకుని కలల్లో తేలిపోతున్నాడు.

"ఒరేయి రాజూ ఏవిటిరా ఆ ఎముక ముక్కని పట్టుకొని....పారెయ్! ఛీ....ఛీ." అన్న అమ్మ అరుపులకి ఈ లోకంలోకి వచ్చాడు. చేతిలో ఎముకని అక్కడ పడేసి లోపలికి వెళ్ళాడు. అమ్మ పెట్టిన టిఫిన్ తింటూ వుంటే రాజుకి ఇంకో అనుమానం వచ్చింది. 'ఒకవేళ ఆ ఎముకని ఆ కుక్క స్మశానంనించి తెచ్చిందేమో!' ఈ ఆలోచన రాగానే రాజు నీరుగారిపోయాడు. ఇంతలో మళ్ళీ సర్దుకుని ప్రయత్నించి చూస్తాం అనుకుని, త్వరగా టిఫిన్ పూర్తి చేసి బయటపడ్డాడు.

రాజు ఎముకని పైకితీసి, దానికి పేపరు చుట్టి, సైకిల్ వెనకాతల పెట్టి, ఆ నల్ల కుక్కకోసం చుట్టూ చూశాడు.

ఆ బక్కచిక్కిన నల్లకుక్క ఎక్కడా కనిపించలేదు.


వెలువడినవి

వాసిరెడ్డి సీతాదేవి
మృగతృష్ణ రూ.16/-


తోటకూర ఆశాలత
ప్రేమపురాణం రూ.14/-

ఓంకార్
రాజఫణి రూ.15/-

ఆరతీమూర్తి
ముఖ్యమంత్రి రూ.14/-

బుక్‌సెల్లర్స్ ఆర్డర్లు పంపండి.

కీర్తి పబ్లికేషన్స్
ఏలూరురోడ్, విజయవాడ-520002


ఇక్కడే ఎక్కడో వుంటుందిలే అని అనుకొని చుట్టుప్రక్కల వెతకడం మొదలుపెట్టాడు. ఎక్కడా కనిపించలేదు. తిరిగి తిరిగి విసుగొచ్చింది రాజుకి. రాజు నెమ్మదిగా చుట్టుపక్కల చూస్తూ సైకిల్ తొక్కుతున్నాడు.

"హల్లో రాజు" అన్న కేకకి రాజు పక్కకి తిరిగి చూశాడు. రవి– తన క్లాస్‌మేట్. తన పక్కగా సైకిల్ మీద వచ్చి ఆగాడు. రాజు చిన్నగా నవ్వాడు. "ఏవిటిరా తెగ వెతికేస్తున్నావు. ఏమైనా పోయిందా?" అని పలకరించాడు. రవి క్వశ్చెన్ మార్క్ ముఖం పెట్టి, "లేదురా మా ఇంటివాళ్ళ కుక్క కనిపించటం లేదు. దాన్ని వెతుకుతున్నాను." అని జవాబు ఇచ్చాడు రాజు అసలు విషయం చెప్పటం ఇష్టంలేక. సడన్‌గా రాజు ముఖంలో ఆనందం వెలిగింది. ఎదురుగుండా కొంతదూరంలో అదే బక్క చిక్కిన నల్లకుక్క వెళ్తూ కనిపించింది.

అంతే! రాజు వెనక రవి పిలుస్తున్నా వినిపించుకోకుండా దాని వెనక పడ్డాడు. దాని నోట్లో ఇంకో ఎముక వుంది. రాజు ఆ నల్లకుక్క మీద రాయి విసిరాడు. అది ఆ ఎముక కిందపడేసింది. దాన్ని చేతిలోకి తీసుకుని పరీక్షించాడు. అది చెయ్యిభాగానికి సంబంధించిన ఎముక. రాజుకి అనుమానం బలపడింది. అప్పటికే చీకటి పడింది. అయినా సరే ఈ రోజు ఈసంగతి చూడాలిసిందే అని అనుకున్నాడు.

నెమ్మదిగా రాజు ఆ కుక్కని అనుసరించడం మొదలెట్టాడు. ఆ కుక్క చాలా సేపటివాకా వీధులు తిరిగి తిరిగి ఓ యింటి కాంపౌండు దూకి లోపలికి వెళ్ళింది. రాజు నెమ్మదిగా గేట్ తీసుకుని లోపలికివెళ్ళాడు.

రాజుకి ఒక్కసారి గుండె ఆగినంత పనైంది. అక్కడ ఒక అరుగుమీద ఇంకా ఎన్నో ఎముకలున్నాయి. మనిషి కపాలం, ఇంకా చాలా చాలా వున్నాయి. వాటి పక్కనే ఓ యువకుడు— అంటే సుమారు పాతిక సంవత్సరాలు వుంటాయి. అతను ఒకొక్క ఎముకని తీసి ఓ సంచీలో వేస్తున్నాడు.

రాజుకిది చూడగానే భయంవేసింది. మళ్ళీ నిలదొక్కుకుని "ఏవండీ" అని పిలిచాడు. పనిలోవున్న ఆ యువకుడు తల పైకెత్తి రాజుని చూసి కొంచెం కంగారుగా చేస్తున్న పనిని ఆపి, రాజు దగ్గరకు వచ్చి "ఎవరండి మీరు? ఏం కావాలి" అన్నాడు కొంచెం ఆత్రంగా. రాజు తన చేతిలోవున్న రెండు ఎముకలని అతనికి ఇచ్చాడు. అతను వాటిని చూడగానే ఆనందంగా "మీకివి ఎక్కడ దొరికాయండి. వీటికోసం వెతక లేక చచ్చిపోతున్నాను సార్" అన్నాడు నవ్వుతూ.

రాజు కోపం ఆపుకోలేకపోయాడు. అతని కాలర్ పట్టుకొన్నాడు "చెప్పు నువ్వు ఎవరిని హత్య చేశావు" అన్నాడు గద్దిస్తూ. ఆ వ్యక్తి గింజుకుంటూ "వదలండి సార్. నేను హత్య చేయడమేమిటి" అన్నాడు వదిలించుకోడానికి ప్రయత్నిస్తూ. "నువ్వు హత్య చెయ్యకపోతే ఈ ఎముకలు నీ దగ్గరికి ఎలా వస్తాయి" అన్నాడు రాజు కోపంగా. ఆ వ్యక్తి ఒక్క నిమిషం రాజుని విచిత్రంగాచూసి, ఒక్కసారి గట్టిగా నవ్వాడు. "భలేవారేసార్! నేను మెడిసిన్ చదువుతున్నాను. అవి మా కాలేజీలో చదువుకోసమని కొనుక్కున్న ఎముకలు" అన్నాడు ఇంకా నవ్వుతూ. రాజు ఒక్కసారి కంగుతిన్నాడు. ఇది వినగానే రాజు తను కాబోయే సి. ఐ. డి గా కన్న కలలన్నీ ఒక్కసారి కూలిపోయాయి. నిరాశగా బుర్ర గోక్కున్నాడు. ●

Printed and Published by K. L. V. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Puranam Subrahmanya Sarma.